ప్రజాజ్యోతి
శుక్రవారం 24 ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన మంత్రి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి

2

## ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన సెల్ఫ్ ఎన్యుమరేషన ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్- 23 ప్రజా జ్యోతి;**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్ 2027లో భాగంగా, పెద్దపల్లి జిల్లాలో స్వీయ గణన (SelfEnumeration) ప్రక్రియను ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు నిర్వహిస్తున్నట్లు *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

2



## భగీరథ మహర్షి సంకల్పం నేటి తరానికి ఆదర్శం

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23( ప్రజాజ్యోతి )**

శ్రీ సగర భగీరథ మహర్షి పట్టుదల, సంకల్పం నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఉన్నతాధికారులు సగర సంఘం నాయకులతో కలిసి భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సగర సంఘం నాయకులు మాట్లాడుతూ తాము అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని.. ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు.

2

## యశోద హాస్పిటల్ లో కిడ్నీ మార్పిడికి అత్యాధునిక వైద్యచికిత్స

**డాక్టర్,జశ్వంత్ చల్లా, నెఫ్రాలాజిస్ట్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ**



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )**

సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానం. అయితే, యశోద హాస్పిటల్స్ బృందం బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు కూడా విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, వారు ప్రస్తుతం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడంలో విజయం సాధించామని ప్రముఖ

2

## రైతులకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )**

2

రైతులకు ఎల్లప్పుడూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన ధాన్యం అమ్ముకోవడానికి గతంలో రైతులు అనేక ఇబ్బందులు

## గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరిపే నియోజకవర్గం పెద్దపల్లి

- రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తి లేదు
- ప్రతి గింజ కొనుగోలు చేస్తాం
- కొనుగోలు జరిపిన వెంటనే ఖాతాలోకి డబ్బులు జమ
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

2

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి;**

రైతుల నుండి గింజ కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు చేసే విషయంలో రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గం అగ్రభాగాన నిలుస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.



## శ్రీ భగీరథ మహర్షికి కలెక్టర్ ఘన నివాళి

**జిల్లా సమీకృత కార్యాలయంలో వేడుకలు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -23 (ప్రజాజ్యోతి)** శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన సెల్ఫ్ ఎన్యుమరేషన ప్రక్రియః

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఎటువంటి ఆటంకం లేకుండా, ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని, తద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు వేగంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.నిర్దేశిత వెబ్‌సైట్ ([https://se.census.gov.in](https://se.census.gov.in)) ద్వారా వివరాలను నమోదు చేసుకున్న తర్వాత, 11 అంకెల ప్రత్యేక సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (SE ID) జనరేట్ అవుతుందని, ఆ ఐడిని స్క్రీన్‌షాట్ తీసుకోవాలని లేదా నోట్ చేసుకోవాలని తెలిపారు. గణన కోసం ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు, సదరు SE IDని వారికి చూపడం ద్వారా ధృవీకరణ ప్రక్రియ సులభతరం అవుతుందని ఆయన వివరించారు.జిల్లా ప్రజలందరూ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెన్సస్ 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో కల్పించిన వసతులను పరిశీలించారు. ఎంత ధాన్యం వస్తుందని,గన్ని బ్యాగ్స్ పై నిర్వాహకులను ఆరా తీశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. హమాలీలు ఎంతమంది ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో అన్ని వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రానున్న సీజన్‌లో రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని పిలుపునిచ్చారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బచ్చిబాబు,మేనేజర్ నరసింహ,తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు,ఏపీఎం,ఏవో తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి



**జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న 'వెల్ఫేర్ వీక్' సందర్భంగా గురువారం జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించి, దాని రుచి, నాణ్యతపై విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి కూర్చుని అల్పాహారం చేశారు. వంటశాల నిర్వహణ, డైట్ మెనూ అమలు, పరిశుభ్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం సంక్షేమ విద్యాసంస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, మెనూ అమలులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి విద్యార్థికి సమయానికి పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వంటశాలల్లో పరిశుభ్రత అత్యంత ముఖ్యం అని, తాగునీరు, నిల్వ విధానాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు.జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, తహసీల్దార్, ఎంపిడిఓ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో కిడ్నీ మార్పిడికి అత్యాధునిక వైద్యచికిత్స

**(మొదటి పేజీ తరువాయి)**

నెఫ్రాలాజిస్ట్ డాక్టర్ జశ్వంత్ చల్లా తెలిపారు. గురువారం కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ "కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే, కానీ, కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని,మా బృందం సాదించిన ఈ 346 ట్రాన్స్ ప్లాంట్లు కేవలం సంఖ్య మాత్రమే కాదు, 346 కుటుంబాల్లో నిండిన వెలుగులు అని,రక్త గ్రూపులు వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే అన్న అవగాహన ప్రజల్లో పెరగాలి," అని పేర్కొన్నారు.యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్, అత్యాదునిక మౌలిక సదుపాయాలు అనుభవజ్ఞులైన వైద్య బృందంతో కిడ్నీ సంబందిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ, దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్ ఎదుగుతోందని పేర్కొన్నారు ..మా బృందం ఇప్పటి వరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి, ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించామని తెలిపారు . డయాబెటిస్ మొదటిసారి నిర్ధారణ జరిగినప్పటి నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రియాటిన్, మూత్ర పరీక్షలు చేసుకోవాలని తద్వారా కిడ్నీల ఆరోగ్యస్థితి తెలుసుకోవచ్చని తెలిపారు. వయోభారంతో సంబంధం లేకుండా చికిత్స: శస్త్రచికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోద వైద్యులు నిరూపించారని తెలిపారు.60 ఏళ్లు పైబడిన వృద్ధులలో కూడా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జశ్వంత్ చల్లా, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

## గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరిపే నియోజకవర్గం పెద్దపల్లి



**(మొదటి పేజీ తరువాయి)**

పెద్దపల్లి మండలం పాలెం, కాసులపల్లె, గోపయ్యపల్లి, కాపుల పల్లె, కనగర్తి, బొంపెల్లి, మేడిపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యంను నిలువు దోపిడి చేశారని అన్నారు. ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి రైతులు పండించిన పంటలను కటింగుల పేరిట బిఆర్ఎస్ పెద్దలు దోచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల విషయంలో తాను ఏనాడు రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. కొనుగోళ్ల విషయంలో రైస్ మిల్లర్ నుండి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే, రైతు భరోసా విషయంలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. రైతులు తరచూ వరి పంట కాకుండా పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని కోరారు. సేంద్రియ ఎరువులను వాడితే భూసారం పెరుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అలుపెరుగని కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంటింటికి ఇసుకను సులభతరం చేసిన ఘనత కూడా తమదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు అహోరాత్రులు కష్టపడుతున్నట్టు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఏదేల్లి శంకర్, ఆరే సంతోష్, బండారు రామ్మూర్తి, ఆర్కోటి సంతోష్, అంజి నాయక్,ముత్యాల నరేష్ మల్లేష్,పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి సంకల్పం నేటి తరానికి ఆదర్శం

**(మొదటి పేజీ తరువాయి)**

తమ కులస్తులు పూర్వకాలం నుంచి భవన నిర్మాణ రంగంలో కూలీలుగా పని చేస్తున్నారన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించి.. ప్రస్తుతం కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల బాధ్యత మాకే అప్పగించాలని విన్నవించారు. తమకు లేబర్ కార్డులు జారీలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. మా సంఘ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా *కలెక్టర్* మాట్లాడుతూ సగర కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తరపున అందించే విద్య, స్కాలర్షిప్, విద్యాలయాల్లో సీట్లు, అందించే రుణాలపై సగర సంఘం నాయకులకు అవగాహన కల్పించాలని బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ను ఆదేశించారు. లేబర్ కార్డుల జారీలో ఇబ్బందులు లేకుండా, లేబర్ కార్డుల ప్రయోజనాల అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పంచాయితీ రాజ్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జడ్పీ సీఈవో శ్రీనివాస్ , సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవుని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట రాజు, కోశాధికారి కుమారస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహక సభ్యులు జ్యోతి మల్లయ్య, హుజురాబాద్ అధ్యక్షులు యంజాల వాసు, నాయకులు కట్ట శ్రీనివాస్, గుంటి రాజయ్య, నులుబాల వేణుగోపాల్, గుంటి తిరుపతి, కురుమండ్ల మల్లయ్య, బోడిపల్లి కుమార, బోడిపల్లి భాగ్య, ఈశ్వరమ్మ, కోమల, లక్ష్మి పాల్గొన్నారు.

## రైతులకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం




**(మొదటి పేజీ తరువాయి)**

ఎదుర్కొన్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్,ఫకీర్ పేట్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభి రైతులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులు పెట్టారని తప్ప,తాలు పేరు మీద అనేక ఇబ్బందులు పెట్టారని నరేందర్ రెడ్డి అన్నారు. రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పుల ఖజానా అప్పజెప్పినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుకు అండగా నిలవడం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమాలలో ఎపిఎం రామ్మోహన్, సిసి లు కృష్ణ,అశోక్,పిఏసిఎస్ సిఇఓ రమేష్,సర్పంచులు సుద్దాల కమలాకర్, బొద్దుల విజయ లక్ష్మి లక్ష్మణ్,వివో సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు....
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్..



**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) ఆధ్వర్యంలో చల్ గల్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్. లతతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీంద్ర వాణి శ్రీనివాస్, అధ్యక్షులు గాజంగి నందయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మనోజ్, జితేందర్ రెడ్డి, ఎంఆర్ఓ హాకిం, నాయకులు బాల ముకుందం, సర్పంచుల ఫోరం నాయకులు గంగారెడ్డి, కట్ల రాజేందర్, ఏఎంసి డైరెక్టర్లు, అబ్బూరి మల్లేశం గౌడ్, దాసరి సతీష్, శ్రీనివాస్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు



## ఇటిక్యాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**రాయికల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ ఇటిక్యాల గ్రామంలో నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మరియు మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు.. సర్పంచ్ నీరటి శ్రీనివాస్, నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డ్ మెంబర్ నిగ భూమేశ్వర్, అంగన్వాడి టీచర్స్ సువర్ణ, సహేరా, బుజ్జమ్మ ,సుజాత, అనురాధ, రమ్య, మరియు ఏఎన్ఎమ్స్ భాగ్యలక్ష్మి, రజిత, ఆశా వర్కర్స్ రమాదేవి, వనిత, సుమలత ,వివో సభ్యులు రాధ మరియు గర్భిణీ లు బాలింతలు ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన దివ్యంగురాలు శిరీష



**పెగడపెల్లి ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి :** పెగడపెల్లి మండల్ నామపూర్ గ్రామంలోని దివ్యంగురాలు అనే మహిళా కష్టాల్లో ఉన్న అన్న అని ఆశ్రయిస్తే స్కూటీ ఇచ్చి ఆదుకున్నాడు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్న అని దివ్యాంగురాలు శిరీష సంతోషం వ్యక్తం చేసింది వివరాల్లోకి వెళ్లితే జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామపూర్ గ్రామానికి చెందిన శిరీష దివ్యాంగురాలు కుటుంబ పోషణ కోసం హైదరాబాద్ లోఓ ప్రైవేట్ కంపెనీలో శిరీష ఉద్యోగం చేస్తుంది ఉద్యోగానికి నిత్యం వెళ్ళుతున్న శిరీషకు హైదరాబాద్ మహానగరంలో ప్రయాణం చేయడం కష్టంగా మారింది మంత్రి గారి ఆదేశాలతో గురువారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శిరీషకు స్కూటీ అందజేశారు స్కూటీ అందుకున్న శిరీష ఆనందం వ్యక్తం చేసింది ఆపదలో ఉన్న అన్న అని మంత్రి అన్నాను.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం

**జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా-జ్యోతి):**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి (మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్)లో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. మరణించిన మహిళ మృతదేహంపై ఉన్న బంగారు ఆభరణాలు మాయం కావడంతో బాధితులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు.కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో బుధవారం జిల్లా కేంద్రంలోని క్రిటికల్ కేర్ విభాగంలో చేరింది. చికిత్స పొందుతూ గురువారం ఉదయం ఆమె మృతి చెందింది. ఆభరణాలు కనిపించకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది లేదా సెక్యూరిటీ సిబ్బందే వీటిని తీసివేసి ఉంటారని బాధితులు ఆరోపిస్తున్నారు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. చికిత్స అందించాల్సిన చోటే ఇలాంటి దారుణానికి ఒడిగట్టడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



## ఘనంగా భగీరథ మహర్షి జయంతి....

- అదనపు కలెక్టర్ బిఎస్ లత...



**జగిత్యాల ప్రతినిధి,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):**ఐడీఓసీ జగిత్యాలలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ బిఎస్ లత భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారిణి జి సునీత, కలెక్టరేట్ ఏవో కిషన్, వివిధ జిల్లా అధికారులు, అధికారులు, సంఘ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**మేడిపల్లి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి :**కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు పాదపూజోత్సవం కార్యక్రమాన్ని కూడా ప్రత్యేకంగా చేపట్టారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఎ ఎ పి సి చైర్ పర్సన్ మొగిలి లక్ష్మీ, ఉపాధ్యాయులు వెంకటేష్, రోజారాణి, నరేంద్ర, సి ర్ పి చింతకింది చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

**కొడిమ్యాల,ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):** మండలం తిప్పాయపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రైవేట్ స్కూళ్ళు వద్దు అంగన్వాడీ ముద్దు, అంగన్వాడీలో పిల్లలకు ఆటపాటల ద్వారా మంచి విద్య అందుతుందని వివరించారు.తదనంతరం చిన్నారులకు అసెస్మెంట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగల రాజేశం,అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.



# గుప్పుమంటున్న గుడుంబా

**రాయికల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలో గంజాయి విక్రయం రోజు రోజుకూ పెరుగుతూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామాలు, పట్టణాల మధ్య గంజాయి సరఫరా నెట్వర్క్ బలపడుతూ, యువతను లక్ష్యంగా చేసుకుని వ్యాపారం సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పబ్లిక్ ప్రదేశాల్లోనే బహిరంగంగా విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి సామాజికంగా ప్రమాదకర దిశగా మారుతోంది.

**యువతలో పెరుగుతున్న వ్యసనం భవిష్యత్తు అంధకారం వైపు**

గంజాయి సులభంగా లభించడం వల్ల యువతలో వ్యసనం వేగంగా పెరుగుతోంది. చదువుపై దృష్టి కోల్పోయి, చెడు అలవాట్లకు లోనవుతున్న యువకులు కుటుంబాలకు తలనొప్పిగా మారుతున్నారు. కొంతమంది విద్యార్థులు కూడా



ఈ బానిసత్వానికి గురవుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల వారి ఆరోగ్యం, భవిష్యత్తు రెండూ ప్రమాదంలో పడుతున్నాయి.

**గంజాయి రవాణా నిర్లక్ష్యం – పోలీసులపై విమర్శలు**

మండలంలో గంజాయి రవాణా బహిరంగంగానే జరుగుతున్న ప్పటికీ, దీనిపై పోలీసులు పెద్దగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. రాత్రి వేళల్లో అనుమానాస్పద వాహనాల సంచారం పెరిగినా, సరైన తనిఖీలు లేకపోవడం ప్రజల్లో అనుమానాలకు దారితీస్తోంది. కొన్ని సంఘటనల్లో సమాచారం ఇచ్చినా స్పందన ఆలస్యంగా వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రజలలో ఆందోళన – కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

ఈ పరిస్థితులపై మండల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. యువతను ఈ వ్యసనాల నుంచి కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కట్టడి చర్యలు చేపట్టకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని హెచ్చరిస్తున్నారు.

## శ్రీ సరస్వతి విద్యామందిర్ లో గ్రాడ్యుయేషన్ డే

**భీమారం, ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి )** భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ (UPS) పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వడగళ్ల వానతో రైతులకు భారీ నష్టం



**రాయికల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలో గురువారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన వడగళ్ల వాన రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసింది. ఈదురు గాలులతో కూడిన ఈ వర్షం కారణంగా పలు గ్రామాల్లో పంటలు నేలపాలయ్యాయి. ముఖ్యంగా వరి పంటతో పాటు ఇతర సాగు పంటలు కూడా గణనీయంగా దెబ్బతిన్నాయి.ఇటీవల వరకు మంచి దిగుబడి ఆశించిన రైతులు ఒక్కసారిగా వచ్చిన ప్రకృతి వైపరీత్యంతో నిరాశలో మునిగిపోయారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు నష్టాల నుంచి ఎలా బయటపడాలా అని ఆలోచిస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతులకు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డికి సన్మానం



**ఎండపల్లి, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి, :**మండలంలోని గుల్లకోట ప్రభుత్వ పాఠశాల లో చివరి పని దినం.కావడం ,తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి , అనంతరం విద్యా సంవత్సరంలో ఆయా తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రగతి కార్డుల పంపిణీ చేసి,ఆయా తరగతులలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రమాదేవి ,మాలతి, ప్రశాంత్ నరేష్ కుమార్ ,కృష్ణారెడ్డి, శ్రీలత పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీష కమిటీ లావణ్య తో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీజ లక్ష్మి రాజం సామాజిక సేవ పరులు బుర్ర విజయ్, చీకటి శ్రీనివాస్ ,విద్యాభిమానులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## లక్ష్మీ నరసింహ రావు జన్మదిన వేడుకలు

**మేడిపల్లి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహ రావు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, బీఆర్ఎస్ పార్టీ మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, మోతే చారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ దీక్ష స్వీకార కార్యక్రమం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండలంలోని రహీంఖాన్ పేట్ మోడల్ స్కూల్ లో గురువారం రోజున భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ దీక్ష స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, పర్యావరణ పరిరక్షణ, సమాజ సేవ పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మేడిపల్లిలో 'పంచాయతీ' రచ్చ



**మేడిపల్లి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** మేడిపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో, పాఠశాల గేటును ఆనుకొని చేపట్టిన ఒక గది నిర్మాణం నిబంధనలకు విరుద్ధమంటూ ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ, పంచాయతీ అధికారులు రంగంలోకి దిగారు. అధికార పార్టీకే చెందిన వార్డు సభ్యులు ఈ నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీడీవో, ఆర్డీవోలకు ఫిర్యాదు చేయడంతో గ్రామంలో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో, సదరు అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని మండల ఎంపీడీవోకు డీపీవో ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎంపీఓ, రెవెన్యూ అధికారులు మరియు ఎస్సై తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలించి, కూల్చివేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది .

**అడ్డుకున్న సర్పంచ్, పాలకవర్గం...**

అధికారులు కూల్చివేతను గ్రామ సర్పంచ్ మకిలి దాస్ తన పాలకవర్గ సభ్యులతో కలిసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గతంలోనే ఇక్కడ దాదాపు 30 షాపులు నిర్మించారని, ఇప్పుడు కొత్తగా నిర్మించిన ఈ ఒక్క షాపుపై అభ్యంతరం వ్యక్తం చేయడం సరికాదన్నారు.సదరు షాపును ఇప్పటికే వేరొకరికి కేటాయించినట్లు సమాచారం ఉందని, దీనిపై అనవసర రచ్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఎస్సీ వర్గానికి చెందిన సర్పంచ్ అయినందునే అగ్రకులాల ప్రతినిధులు నన్ను ఇబ్బందులు గురి చేస్తున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారుప్రస్తుతం అధికారుల ఆదేశాలు ఒకవైపు, పాలకవర్గ మొండి పట్టు మరోవైపు ఉండటంతో గ్రామపంచాయతీ వద్ద ఉద్రిక్త కొనసాగింది.



## వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు, కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ

**ముస్తాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో ఎండ తీవ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు మరియు హమాలీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురు నరేష్, ఉప సర్పంచ్ ఏనగందుల సుమన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య , వార్డు సభ్యులు యాదగిరి గౌడ్, వేముల నరేందర్, వెంకట్ రెడ్డి, ప్రశాంత్, కనకలక్ష్మి, ఆశా వర్కర్లు చల్ల పద్మారెడ్డి, బెరాగు రాజు, బుచ్చెల్లి తిరుపతి, చల్ల రాములు, పోచంపల్లి నరసయ్య, మల్లేశం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తెర్లుమద్ది లో డ్రైనేజీ సమస్యకు ముగింపు

**ముస్తాబాద్, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ వార్డులో ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ మరియు పాలకవర్గం గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నట్టు ఈ చర్య ద్వారా స్పష్టమైంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైతి దుర్గమ్మ, ఉప సర్పంచ్ మామిండ్ల కానుకవ్వ, కార్యదర్శి సౌజన్య, వార్డ్ సభ్యులు బద్ధ రాములు, కొమ్మెట రాజు, అంతడుపుల దేవయ్య, కొమ్మెట రాజలింగం, కొండం విష్ణు, గోక దివ్యస్వామి పాల్గొన్నారు.దీర్ఘ కాలంగా ఇబ్బంది పెడుతున్న సమస్యను వేగంగా పరిష్కరించడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, స్థానిక పాలక వర్గంపై విశ్వాసం మరింత పెరిగిందని పేర్కొన్నారు.

## అయ్యప్ప గుడి అభివృద్ధికి విరాళం అందజేత



**ఇల్లంతకుంట ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోనిఅయ్యప్ప గుడి అభివృద్ధి కొరకై రహీంఖాన్ పెట్ గ్రామానికి చెందిన కముటం శ్యామ్ సుందర్ తన తల్లి తండ్రులు శ్యామల మల్లయ్య గ్యాపకార్ధం ఆలయ అభివృద్ధికి 50118 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు ఎర్రోజు గోపాల్ చారి, ఈదుల రవీందర్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బొల్లం పరశురామ్, మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ముస్తాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య ఘనంగా ప్రారంభించారు. గురువారం రోజున రామ్‌రెడ్డి పల్లి, గోపాల్‌పల్లి, గూడూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ రైతులకు సరైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫరూక్ , ఆర్ఐ రఘు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్‌రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్ముల రామ్‌రెడ్డి , డైరెక్టర్ క్యారం రాజు , మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు , ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి , ఏపిఎం దశరథం , ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, సీసీలు శోభన్ బాబు, పద్మ , కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులు, నిర్వాహకులకు సూచించారు.



## ఐకెపి సెంటర్ ప్రారంభం

**ముస్తాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలంలోని గూడూరు గ్రామంలో ఐకెపి సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఏల్ల బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అదేవిధంగా గూడూరు గ్రామ వార్డ్ సభ్యులు కాసులవాడ శీను, పుల్లూరి సంతోష్, వంగూరి లావణ్య, హమాలీ సంఘం అధ్యక్షులు పుల్లూరి కిషన్, గ్రామ రైతులు, యువ నాయకులు వంగూరి దిలీప్, కాసులవాడ శ్రీకాంత్, మహేష్, మధు, వెంకటేష్, నాంపల్లి వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు మద్దతుగా ఐకెపి సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయని, రైతులు తమ పంటలను సులభంగా విక్రయించుకునేలా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# రహదారులపై ధాన్యం ఆరబెట్టొద్దు – ప్రాణ భద్రతే ప్రధానం

**వీణవంక, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి )** వీణవంక- శంకరపట్నం జమ్మికుంట మండలాల పలు గ్రామాల్లో రైతులు ప్రధాన రహదారులపై ధాన్యం, మక్కలను ఆరబెట్టడం పెరుగుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ముఖ్యంగా లలితపూర్ నుంచి వీణవంక,జమ్మికుంటకి వెళ్లే ప్రధాన రహదారులపై ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తున్నదని వారు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ రహదారుల శాఖకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. కళ్యాణ్ మాట్లాడుతూ, రహదారి మధ్యలో మరియు ఇరువైపులా



పంటలను ఆరబెట్టడం వలన వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతూ, అనేక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.రైతులు తమ ధాన్యం, మక్కలను ఐకేపీ (ఐకేపీ ) కొనుగోలు కేంద్రాల్లోనే సురక్షితంగా ఆరబెట్టుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రహదారులపై పంటలు ఆరబెట్టడం వలన ఇతరుల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని పేర్కొన్నారు.వీణవంక మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రైతులకు అవగాహన కల్పించి, రహదారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ పంటలు ఆరబెట్టకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.రహదారులు ప్రయాణికుల కోసం మాత్రమే అని,పంటల కోసం కాదు అని, ఒక్క నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీస్తుందన్నారు .మన భద్రత - మన చేతుల్లోనే ఉంది అని ఈ సందర్భంగా జి కళ్యాణ్ తెలిపారు.

## ఉద్యోగం సాధించిన విద్యార్థులకు అభినందనలు

**చొప్పదండి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** చొప్పదండి లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు హేటిరో ఫార్మాసిటికల్ కంపెనీకి ఎంపికయ్యారు. వీరిని కళాశాల యాజమాన్యం అభినందించి సన్మానించారు. వీరు ఉద్యోగంతో పాటు ఉచిత డిగ్రీ చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి ,ప్రిన్సిపాల్ , డైరెక్టర్ గుండేటి వెంకటరమణ , డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## వేసవిలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

**మంథని, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** వేసవిలో పిల్లల పట్ల తల్లిదండ్రులు వ్యవహరించాల్సిన తీరు, వాళ్లను ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, ఏదైనా వాళ్ల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యాచరణ చేసుకోవాలని తల్లిదండ్రులకు కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ సూచించారు.పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేయాలని బంగారు భవిష్యత్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నలుమాసు హరిప్రసాద్, పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు, , పిల్లలు పాల్గొన్నారు

## కౌన్సిలర్ కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చొప్పదండి, ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి):** కరీంనగర్ మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో చొప్పదండి మున్సిపల్ 3 వార్డు బీజేపీ కౌన్సిలర్ చిల్ల అర్చన మగ శిశువుకు జన్మనిచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ఆసుపత్రికి వెళ్లి తల్లి, శిశువును పరామర్శించి, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బొడిగె శోభ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ పార్టీ దేశవ్యాప్తంగా మహిళల సాధికారత, మాతాశిశు సంక్షేమానికి విశేష ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.చిల్ల అర్చన భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తూ, చొప్పదండి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**గంభీరావుపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలో దోసెలగూడెం కాలనీకి చెందిన బరిగల దేవవ్వ ఇందిరమ్మ ఇంటిని పూర్తి నిర్మాణం చేసుకొని గృహప్రవేశం చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా, ప్రతి పేద కుటుంబానికి ఒక శాశ్వత ఇంటిని అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రజా పాలనలో అమలు చేస్తుందన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు నాణ్యమైన ఇళ్లను నిర్మించుకున్నారు.4 విడతల్లో బిల్లులు పనులు పూర్తయిన దశల వారీగా ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా లబ్ధిదారులకు అందించిందని హమీద్ అన్నారు.అలాగే ఇల్లు లేని నిరుపేదలైన వారికి ఇళ్లను మంజూరు చేయడంలో సహకరించిన ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ గారికి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారికి జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేర్లు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు, ఇట్టి శుభకార్యాంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపెల్లి, అక్కపల్లి బాలయ్య , వేశాల వెంకటి పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, పార్టీ జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్, ఏఎంసి డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ యువ నాయకులు దేశెట్టి శేఖర్ పెద్దవేని మల్లయ్య గంధ్యాడపు శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**కొనరావుపేట, ఏప్రిల్.23(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం నాగారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అంగన్వాడి టీచర్ తీగల అంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఆప్పాల నాగభూషణం, అధ్యక్షత వహించారు. ముఖ్యంగా భోజన సమయంలో మరియు నిద్రకు ముందు మొబైల్ వినియోగాన్ని నివారించాలని సూచించారు పిల్లల శారీరక మానసిక అభివృద్ధి కోసం తల్లితండ్రులు కథలు చెప్పడం పిల్లలతో మాటలాడటం వంటి చర్యలను ప్రోత్సహించాలని అలాగే చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం పై



అవగాహన కల్పించారు, అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు, అనంతరం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కీర్తన,వార్డు సభ్యులు ప్రైమరి ప్రధానోపాధ్యాయురాలు, ఆయామ్మ, తల్లులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్

**వేములవాడ,ఏప్రిల్,23:ప్రజాజ్యోతి.:** వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొ నిలబ్ధిదారులకుశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలోఎదురగట్ల సర్పం చ్ కడారి సంధ్యతిరుపతి ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ వట్టేముల సర్పంచ్ రంగు వెంకటేష్ మున్నూరు కాపు జిల్లా నాయకుడు సోయినేని రాజు పటేల్ గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు



## చల్మెడ పుట్టినరోజు వేడుకలు

**కొనరావుపేట, ఏప్రిల్.23(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి , సర్పంచ్ మల్లేశం,అగ్రహారం ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### హరిహర క్షేత్రంలో గురుపూజ మహోత్సవం



**చొప్పదండి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** చొప్పదండి హరిహర క్షేత్రం లో ఈ నెల 26న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన, గురుపూజ మహోత్సవము జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9:30 గం.నుండి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గురుపూజ మహోత్సవము, ఉదయం 10:00 గం.నుండి హోమములు, మధ్యాహ్నం 1:15 గం.కు అన్న ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు అందరూ పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఎల్లారెడ్డిపేట పాఠశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల లో" ప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు "ఘనంగా నిర్వహించారుమరియు పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేయడమే లక్ష్యంగా పాఠశాల యజమాని ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పుస్తక ప్రదర్శన పాఠశాల ప్రధానంలో ఏర్పాటు చేసి పుస్తక ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది ఇందులో కథల పుస్తకాలు, విజ్ఞాన శ్లోకాలు ,ప్రముఖుల జీవిత చరిత్రలు, వైజ్ఞానిక గ్రంథాలను ప్రదర్శించారు. ప్రతి పుస్తకంలో మానవునికి మూడవ నేత్రంగా అభిమానించారు. తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులచేత పుస్తక పఠన చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా



నోపాధ్యాయులు మనోహరాచారి తెలుగు , హిందీ పాఠ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి *దాసరి మనోహర్ రెడ్డి గారు* మాట్లాడుతూ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు--- ప్రభుత్వానికి చెంపపెట్టు అని, పై తీర్పు ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం బహిర్గతం అయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్ష సాధింపుతోనే తప్పుడు ఆరోపణలు చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని అపకీర్తి పరచాలనే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. కోర్టు తీర్పుతో ఈ ఆరోపణలు అసత్యమని తేటతెల్లమైందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచిందని, మూడు బ్యారేజీలు, అనేక రిజర్వాయర్లు, లిఫ్ట్ వ్యవస్థలతో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం కలిగి ఉందని వివరించారు. అదేవిధంగా హైదరాబాద్‌కు త్రాగునీరు, పరిశ్రమలకు నీటి సరఫరాలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.



ప్రభుత్వం ఇప్పటికైనా తప్పుడు ప్రచారాన్ని మానుకుని, కాళేశ్వరం ప్రాజెక్టును త్వరితగతిన మరమ్మతులు చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సాగునీరు, త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. హైకోర్టు తీర్పుతో సత్యం వెలుగులోకి వచ్చిందని, ఇకపై ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు తెరపడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఠాకూర్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం రవీందర్ సుజాత, నాయకులు వంగల తిరుపతి రెడ్డి, నునేటి సంపత్, తానిపర్తి మోహన్ రావు, సందీప్ రావు, బైరెడ్డి రాంరెడ్డి, బోయిని రాజమల్లు, సలేంద్ర రాములు, సర్పంచులు సర్పంచులు పోల్ రాజు కనకమ్మ, శ్రీనివాస్, బోయిన్ శీను, ఓజ్జ సంపత్, సుల్తానాబాద్ అధ్యక్షుడు గుణపతి, ముత్యాల రాజయ్య, మల్లారం నారాయణ, పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, కిషోర్, BRS నాయకులు పాల్గొన్నారు..



## ఐడీఓసీ భగీరథ మహర్షి జయంతి

**అదనపు కలెక్టర్ డి. వేణు**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 23 ప్రజా జ్యోతి;**

ఐడీఓసీ పెద్దపల్లిలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి. వేణు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా *అదనపు కలెక్టర్ డి. వేణు మాట్లాడుతూ,* సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.




## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

**ముస్తాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి):**జడ్పీహెచ్ఎస్ బంధనకల్ మరియు ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల ప్రగతిని వివరించుతూ వారికి ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పిల్లలు అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని, రోడ్లపై ఆడుకోవడం, బావుల వద్ద ఈతకు వెళ్లడం మానుకోవాలని సూచించారు. కుక్కల నుండి, రోడ్లపై వచ్చే వాహనాల నుండి ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.




## మాబడిమాకొచ్చింది. జెడ్పిహెచ్ఎస్ బాలికల ఆనందం

**-నాలుగేళ్ళ మా ఆడపిల్లల అవస్థలు ఇక దూరం తల్లిదండ్రుల హర్షం**

**గంభీరావుపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయ ప్రాంగణంలో గత నాలుగు సంవత్సరాల నుండి జడ్పీహెచ్ఎస్ బాయ్స్ భవనం నందు తాత్కాలికంగా 270 మంది విద్యార్థినిలతో కొనసాగుతున్న జెడ్పి హెచ్ఎస్ బాలికల పాఠశాలను వారి పాత సొంత భవనంలోకి జిల్లా అధికారుల ఆదేశం మేరకు ఎట్టకేలకు మార్చడం వల్ల నాలుగెళ్ల నుండి ఆడపిల్లల అవస్థలకు తెరపడిందని విద్యార్థినిల తల్లిదండ్రులు ఆనందంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.. పిఎస్ పాఠశాల హేచ్ ఏం చంద్రకళ, జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల హెచ్ఎం పద్మ లు మాట్లాడుతూ,.మా బడిమాకొచ్చింది.జెడ్పిహెచ్ఎస్ నాలుగేళ్ళ మా ఆడపిల్లల అవస్థలు ఇక దూరం తల్లిదండ్రుల హర్షం వ్యక్తం చేశారు.భవనంలోకి మార్చడానికి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం కొనసాగుతున్న పిఎస్ పాఠశాల హేచ్ ఏం చంద్రకళ, జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల హెచ్ఎం పద్మ లు సర్పంచ్ మల్లు గారి పద్మ ఆధ్వర్యంలో పాఠశాలను వారం రోజులలో పూర్తిగా స్వాధీన పరుస్తామని యుపిఎస్ హెచ్ఎం చంద్రకళ తెలిపారు. రోజులలో పూర్తిగా స్వాధీన పరుస్తామని యుపిఎస్ హెచ్ఎం చంద్రకళ తెలిపారు.

## రైతులు దలారులను ఆశ్రయించి నష్టపోవద్దు

**సైదాపూర్, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):**సైదాపూర్ మండలంలోని ఎలా బోతారం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని ఎలాబోతారం గ్రామ సర్పంచ్ నమిడ్ల రవీందర్ ప్రారంభించి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని ఆయన రైతులకు సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బావు సురేష్. గ్రామ కార్యదర్శి మహంకాళి హరీష్ సీఈవో తిరుపతి, శ్రీనివాస్ వీరితో పాటు కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైతులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎల్ఓసి మంజూరు చేసిన ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఏప్రిల్,23:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో వేముల వాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జగిత్యాలపట్టణం హను మాన్ నగర్ కుచెందిన కటకం రా జేష్ తీవ్ర అనారోగ్యంతో అత్యవ సర చికిత్స అవసరమైనవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ విప్ వేములవాడఎమ్మెల్యే తక్షణమే స్పందించారు నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మా ట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చ ర్యలు తీసుకోవడంతో పాటు ప్ర భుత్వం నుండి 1,75,000 రూపాయల విలువ గల ఎల్ఓసీ వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్ సహాయం అందించడం తో బాధిత కుటుంబ సభ్యులు ఆనం దంవ్యక్తం చేస్తూ వేములవాడ శా సన సభ్యులు ఆది శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మంథని, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని పది గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. మండలంలోని నాగారం, కన్నాల, పుట్టపాక, అక్కేపల్లి, నగరంపల్లి, మహబూబ్ పల్లి, మల్లేపల్లి, పోతారం, గుంజపడుగు, సిరిపురం వరి ధాన్యం కేంద్రాలను సర్పంచులు బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, గుడిసె గట్టయ్య యాదవ్, కన్నూరి రాజబాపు, పెయ్యల సంధ్యసురేష్, నాతరి లతశ్రీనివాస్, లక్కాకుల సత్యనారాయణ, ఎడ్ల ఆదిత్య, దండవేన సంధ్యభానేష్, గోదారి లక్ష్మి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, ఊదరి శంకర్, కుంట రాజు, రాం రాజశేఖర్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను. త్వరితగతంగా పూర్తి చేయాలి.

**హౌసింగ్ .ఏ ఈ.గుర్రం దివ్య.**

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ పథకంలో నిర్మిస్తున్న ఇండ్లను త్వరితగతంగా పూర్తి చేయాలని. ఏ ఈ గుర్రం దివ్య ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మోట్లపల్లి .కిష్టంపేట్. తారుపల్లి .తదితర గ్రామాల్లో. నూతనంగా నిర్మిస్తున్న. ఇండ్లను. ఆమె గురువారం రోజున పరిశీలించారు. ఆమె వెంట. గ్రామ సెక్రెటరీలు. మహేందర్ రెడ్డి. భాగ్యలక్ష్మి. సందీప్ .గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం



**ముస్తాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద దబ్బెడ లావణ్యచంద్రం నిర్మించుకున్న కొత్త ఇంట్లో గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి హాజరై, గృహప్రవేశాన్ని శుభాకాంక్షల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొని, దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల సాకారం అవుతోందని వారు పేర్కొన్నారు.

# స్నేహబంధం సాక్షిగా మిత్రుల మనసు మహోన్నతం

**వీణవంక, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి )** వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దాసారపు వినోద్ కుమార్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటికే మూడు సంవత్సరాల క్రితం తండ్రి, సంవత్సరం క్రితం తమ్ముడు మరణించగా, ఇప్పుడు వినోద్ మృతి కుటుంబానికి తీరని లోటుగా మారింది. ఆయనకు తల్లి, గర్భిణీ భార్య, మూడు సంవత్సరాల చిన్నారి పాప ఉన్నారు.. 2008 09 పదో తరగతి వీణవంక ప్రభుత్వ పాఠశాల మిత్రులు ₹21,000, 200911 ప్రభుత్వ ఇంటర్మీడియట్



కాలేజ్ మిత్రులు ₹31,300, 2011 2014 సాయిరాం డిగ్రీ కాలేజ్ జమ్మికుంట మిత్రులు ₹18,000 అందించి, మొత్తం ₹70,300 ను సమీకరించారు .ఈ మొత్తాన్ని వినోద్ కుమార్ చిన్నారి పాప భవిష్యత్ విద్య కోసం బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయాలని స్నేహితులు కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం వారి హృదయాన్ని తెలియజేస్తోంది. "మేమంతా మీ కుటుంబానికి అండగా ఉంటాం" అంటూ మిత్రులు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ కుటుంబానికి ఏమైనా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, మరింత ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబానికి తోడ్పాటు అందించాలని మిత్రులు విజ్ఞప్తి చేశారు.ఆర్థిక సహాయం అందించాలనుకునే దాతలు ఫోన్‌పే నంబర్లు 7702348954, 99666 06032 ద్వారా సహాయం చేయవచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి కుమారస్వామి, ఓరెం అభిషేక్, మోటం అజయ్, తొట్ల రాకేష్, బొంగోని అనిల్, గొట్టే సాగర్, ఎండి యాసిన్, వడ్డేపల్లి శ్రీకాంత్, భోగం సీజన్, అంబాల రాకేష్, నదునూరి అనిల్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్

**గంభీరావుపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో ఆంగ్ల విభాగం అధిపతి డాక్టర్ వై. ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్, సైకాలజిస్ట్ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రభాకర్ అధ్యక్షతన ఇంగ్లీష్‌లాంగ్వేజ్ డే ఘనంగా సెలబ్రేషన్స్ నిర్వహించారు. హామ్లెట్, రోమియో & జూలియట్ ఆయన ప్రసిద్ధ రచనలు. విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని గొప్ప రచయితగా, సమ సమాజాన్ని తీర్చిదిద్దే విధంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. పలువురు విద్యార్థినీ, విద్యార్థులు షేక్స్పియర్పై పి పి టి ప్రజెంటేషన్ ఇచ్చి పలువురి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రవణ్ కుమార్, వి. వాణి, ఆదివిష్ణు, సుచరణ్, శంకర్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘంలో పోషన్ పక్వాడ

**చొప్పదండి, ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ మహిళలు, పిల్లలు రోగ నిరోధక శక్తిని పెంచే ఆకు కూరలను, నానబెట్టిన మొలకలను, పండ్లను ఎక్కువ తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి ఘన సన్మానం



**ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గుండారం గ్రామంలో ఏఎంసి డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుడిది రాజేందర్ మరియు గ్రామ సర్పంచ్ లక్ష్మి ఉప సర్పంచ్ జట్టి కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జడ్చర్ల బాలయ్య జెట్టి నారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్య లక్ష్మారెడ్డి సర్పంచ్ గౌస్ సాహెబ్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పెద్దపల్లిలో రానున్నది బహుజన రాజ్యమే
## ఏఐఎఫ్ బీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి;** పెద్దపల్లిలో రానున్నది బహుజన రాజ్యమేనని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ మెహరాజ్ కు పార్టీ కండువా కప్పి అలిండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో పెద్దపెల్లి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరూ ఏకమై బహుజన రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బహుజనులందరిని ఏకం చేసి, వారి ఆశీర్వా



దంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా బరిలో ఉంటానని తెలిపారు. బహుజన బిడ్డనైనా నన్ను దీవించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుక్క శ్రావణ్ కుమార్, గులాం ఖాజా పాషా, కుక్క కనకరాజు బొంకూరి నరేందర్, కుక్క అశోక్, ఇరుగురాల రాజు, కుక్క శ్రీనాథ్, వడ్డేపల్లి తిరుమల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## భూసార పరీక్ష ఆధారిత ఎరువులు వాడాలి

**కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్**

**మంథని, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** రైతులు తమ సాగు భూముల్లో మట్టిని భూసార పరీక్ష చేయించుకుని దానికనుగుణంగా ఎరువులు వాడకం ద్వారా పంట దిగుబడి పెరుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా (కెవికె), శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో గురువారం సమగ్ర ఎరువుల యాజమాన్యం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకంపై రైతులకు కెవికె శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్, మంథని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. . భూసార పరీక్షల కొరకు మట్టి



నమూనాను సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి నవ్య మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించి వాటికి ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్టె ఎరువులు జీలుగులు, పిల్లిపేసర, జనుము వేయాలని రైతులకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మురళి, శివ, ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.1,00,016 విరాళం

**వేములవాడ,ఏప్రిల్,23:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి విస్తరణకై నీలారపు పద్మజ శివకుమార్ దంపతులు, చింతల్, హెచ్ఎంటీ, హైదరాబాద్ నివాసులు ఒక లక్ష పదహారు రూపాయలను విరాళం గా అందజేశారు.ఏఈఓజి.శ్రావణ్ కుమార్ కు అందజేశారు అనంతరం బీమేశ్వరస్వామి దర్శ



నం చేయించి ఆలయ మండ పం లో అర్చక స్వాములు ఆశీస్సులు అందచేశారు



## వేసవి కాలం సెలవులు ప్రారంభం ప్రారంభం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక జేడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో గురువారం చివరి రోజు రేపటి నుంచి పిల్లలకు వేసవి కాలం సెలవులు ప్రారంభం కానున్న సందర్భంగా పాఠశాల లో విద్యార్థులు తల్లిదండ్రుల తో ప్రధానోపాధ్యాయురాలు రేవతి మేడం పేరెంట్స్ సమావేశం నిర్వహించరూ అనంతరం పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేయడం జరిగింది పాఠశాల సంఖ్య తక్కువగా ఉన్నందున రానున్న రోజుల్లో ఇంకా తక్కువగా ఉంటే గ్రామంలో పాఠశాల లేకుండా అవుతుంది కాబట్టి గ్రామ సర్పంచులు ఇట్టి విషయమై దృష్టి సారించి పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచాలని కోరారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యను బోధించడం జరుగుతుంది కాబట్టి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని సూచించారు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల విద్య కమిటీ చైర్మన్ తోపాటు పేరెంట్స్ పాల్గొనడం జరిగింది

## వడ్ల కొనుగోలు ప్రారంభించాలి

**చొప్పదండి, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వం రైతుల సాధక బాధకాలు అర్థం చేసుకొని వడ్ల కొనుగోలు ను తొందరగా ప్రారంభించాలని చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకుడు బిసవేని రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రబీ సీజన్ వరి కోతలు మొదలయ్యాయని, ఎండాకాలం మార్చి, ఏప్రిల్, మే నెలలో వరి కోతలు ఉంటాయని పేర్కొన్నారు. ఆరు నెలలు కష్టపడి వరి పండించి ధాన్యం, కొనుగోలు కేంద్రంలో పోసి రైతులు బాధపడే పరిస్థితి ఉందన్నారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులను సంప్రదిస్తే ప్రభుత్వం నుండి తమకు ఎటువంటి ఆదేశాలు రాలేదని చెప్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వడ్ల కొనుగోలు ప్రారంభించాలని రాజశేఖర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు ప్రగతి పత్రాల అందజేత

**వేములవాడ,ఏప్రిల్,23:ప్రజాజ్యోతి.:** చందుర్తి మండలం సనుగుల గ్రామం ప్రాథమిక పాఠశాలలో పాసైన అన్ని తరగతులు విద్యార్థులకు ప్రగతి పత్రాలను గోల్డ్. సిల్వర్ మెడల్స్ ప్రశంసా పత్రాలను ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మరియు గ్రామ సర్పంచ్ బొడిగే లావణ్య అనిల్ అందజేసి తరగతిలో మొదటి, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు ఫోన్ కి అడిక్ట్ కాకుండా ఉండి వ్యక్తిత్వాన్ని పెంపొందించే ఆన్‌లైన్ క్లాస్ లు పైతరగరులకు సంబంధించిన క్లాస్ లు వినాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హారిష్మ, ఎగోళం మాదవి, యాస నవ్య, అయేషా ఉప సర్పంచ్ శనిగరపు స్వామి. లింగంపల్లి సత్యం విద్యార్థులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో పదవులు పొందిన వారంతా పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో పార్టీ జిల్లా కమిటీలో పదవులు దక్కించుకున్న మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని శాలువాలతో సత్కరించారు.అదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని, వాటి గురించి వివరించడం ద్వారా ప్రజలకు మేలు చేకూర్చాలన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. అంతకు ముందు ఆయన ప్రధాన కార్యదర్శులు ముస్కు ఉపేందర్ రెడ్డి, దావు సంపత్ రెడ్డితోపాటు అధికార ప్రతినిధి అలువాల కోటి, కార్యదర్శులు గొంటి సంతోష్,కనకం కుమార్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, గట్టుతిరుపతిగౌడ్,కార్యవర్గ సభ్యులు బొల్లి శంకరయ్య, గొడిశాల రాజకొమురయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, గొట్టె జమదగ్నిలను శాలువాలతో సత్కరించారు.శ్రీనివాస్, దామోదర్, శంకరపట్నం, రమేశ్, బస్వయ్య కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,,రంగారావు,చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్,మామిడి అనిల్ కుమార్, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి,గోగూరి నర్సింహారెడ్డి, రాములు యాదవ్, ఎలుక రాజు, పోతుగంటి శ్రీనివాస్, నాంపెల్లి తిరుపతి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి,బొడ్డు సునిల్, దుర్గం తిరుపతి, పొన్నాల సంపత్, కె.లింగారెడ్డి, మధుకర్ రెడ్డి, మొలంగూరి సదానందం,జనగాం రాజయ్య పాల్గొన్నారు.



# రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వేములవాడ,ఏప్రిల్,23:ప్రజాజ్యోతి.**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు? ఆన్ లైన్ లో వెంటనే నమోదు చేశారా లేదా? అనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసున్నారు. రైతుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దింపుకోవాలి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ రైస్ మిల్ నిర్వాహకులకు సూచించారు. మర్రిపల్లిలోని మణికంఠ ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్ లు, వేములవాడ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం

**పెగడపల్లి,ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి న్యూస్):**మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తో కలిసి గ్రామ సర్పంచ్ ఎల్కటూరి రవి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవడానికిమధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా నేరుగా రైతులకు లాభం చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రైతులు ధాన్యాన్ని శుభ్రంగా, తడిలేకుండా తీసుకురావాలని సూచించారు.కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

**శంకరపట్నం, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం,జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి హైదరాబాద్ వచ్చి డబ్బు వెచ్చించి కోచింగులు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నిరుద్యోగులను పట్టించుకోకపోవడం అన్యాయమని ఆయన ఆరోపించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం 70 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం కాదని ఇప్పటికైనా జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని నిరుద్యోగ భృతి ఇస్తామన్న నెలకు 3000 రూపాయలు ఇవ్వాలని వెంకటస్వామి డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,ఏప్రిల్,23:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణం 12 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 484 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాగా రానున్న రోజులలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. రామతీర్థపు కృష్ణవేణి హరీష్, తుమ్మ మధు, కొక్కుల బాలకృష్ణ, హౌసింగ్ ఏఈ సౌజన్య, వార్డ్ ఆఫీసర్ రొండి వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం వద్ద భక్తులకు అన్నదానం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



**వేములవాడ,ఏప్రిల్,23:ప్రజాజ్యోతి.** ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారంరోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని *నేటి అన్న దాతలుగా* గంభీరావు పేట వాస్తవ్యులు చిన్నారి బోగన్నగారి లాశ్విత పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న నరేష్ అనన్య దంపతులు, గోదావరిఖని వాస్తవ్యులు చిన్నారి గోలి జోషిక పుట్టినరోజు సందర్భంగా గణేష్ సిరిచందన దంపతులు, పెళ్ళిరోజు సందర్భంగా ముస్తాబాద్ వాస్తవ్యులు ముత్యాల సునీత ప్రభాకర్ దంపతులు వీరు ఈ రోజు అన్నదానం చేశారు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. 0ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ వొడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ ప్రతాప నటరాజు నక్క వేణు పొలాస రాజేందర్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ మఠం శివ కుమార్ మధు కవిత బోగన్నగారి నరేష్ అనన్య దంపతులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శానిటేషన్ కార్మికుల కుటుంబాలకు అండగా

# మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి: ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి-** ;గత 35 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ నుంచి నేటి మున్సిపల్ వరకు శానిటేషన్ కార్మికునిగా సేవలందించిన రెడ్డిమల్ల రాజేశం గారు ఇటీవల అనారోగ్యంతో (13042026) మరణించగా, వారి దినకర్మ కార్యక్రమం సందర్భంగా ఈరోజు స్వగ్రామం పాలితంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన రాజేశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.చైర్మన్ మాట్లాడుతూ, మున్సిపల్ శానిటేషన్ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. వారి సేవలను గుర్తిస్తూ, కార్మికుల కుటుంబాలకు మున్సిపల్ కౌన్సిల్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇకపై మున్సిపల్ కార్మికుడు మరణించిన తన వంతుగా రూ.5,000 సహాయం అందిస్తానని ప్రకటించారు.



# ఆర్టీసి కార్మికులకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**పొన్నం అనిల్ గౌడ్**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**

**తిమ్మాపూర్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం అనిల్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నారని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు బి ఆర్ ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని.ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే అనుభవం లేని డ్రైవర్ లతో బస్సులు నడిపిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని అనుభవం లేని డ్రైవర్ లతో బస్సులు నడిపించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చెయ్యాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.



# పోషణ పక్షం ముగింపు కార్యక్రమం

**శంకరపట్నం,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్2, రాజాపూర్ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం ముగింపు కార్యక్రమం సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రీస్కూల్ విద్యపై మాట్లాడుతూ అంగన్వాడీలు ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా నడుస్తున్నాయని, పిల్లలు ఐదేళ్లు పూర్తయ్యే వరకు అంగన్వాడీలోనే చదివించాలని కోరారు. సూపర్వైజర్ అరుణ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, ఆయాలు, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# అకాల వర్షా లకు తడిసిన ధాన్యం



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)**తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంకుసాపూర్ గ్రామంలో అకాల వర్షం కారణంగా రైతులు ఎండ బోసిన వడ్లు తడిసిపోయాయి. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ధాన్యం పూర్తిగా తడిసి ముద్దగా మారి నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను ఎండబోసి కొనుగోలుకు సిద్ధం చేసిన సమయంలో వర్షం కురవడంతో వడ్లు నాణ్యత కోల్పోయాయని,మార్కెట్ లో అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం వెంటనే స్పందించి,తడిసిన వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేసి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.



## చల్మెడ జన్మదిన వేడుకలు నిర్వహించారు

**కొనరావుపేట, ఏప్రిల్.23(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు 64 వ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్, మమత మహేష్, జమున, బాబు ,మహేష్, సుమన్ ,నాగరాజు, నరసయ్య, పరుశరాములు, గంగయ్య ,శ్రీనివాస్, మల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోటీలతో కళకళలాడిన (టిజిఎంఆర్ఎస్) జెసి విజేతలకు ఘన సత్కారం

**తంగళ్ళపల్లి,ఏప్రిల్,23:(ప్రజాజ్యోతి):**తంగళ్ళపల్లి మండలంలోని మైనార్టీ విద్యాసంస్థల్లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పలు పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు మైనార్టీ ఉర్దూ అధికారి ఐషా తలత్ మరియు ప్రిన్సిపల్ ఉరూసా ఫాతిమా చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉరూసా ఫాతిమా,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం లోని రుక్మాపూర్, కొలిమికుంట, భూపాలపట్నం, వెదురుగట్ట, ఆర్నకొండ, రాగంపేట్ గ్రామాలలో ప్యాక్స్ , ఐకెపి ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన నూతన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రారంభించారు. అనంతరం చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం లో 67 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ నుండి మండలానికి చెందిన ముగ్గురు వికలాంగులకు మోటర్ సైకిల్ (టూ వీలర్) లను అందజేశారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ నవీన్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్,,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మండలం లోని గ్రామ సర్పంచ్ లు,అధికారులు,ఉప సర్పంచులు,కౌన్సిలర్ లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నన్నెవరూ "పికెయ్యలేదు" : కాటం సత్యం



**రామగిరి, ఏప్రిల్ 23 (ప్రజా-జ్యోతి) :** తనను ఎవరూ ఏ పదవి నుండి తొలగించలేదని, జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని రామగిరి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాటం సత్యం స్పష్టం చేశారు. సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఒకరు ఒకే పదవిలో కొనసాగాలనే నిబంధనకు అనుగుణంగా తాను స్వచ్ఛందంగా పదవిలో మార్పులు చేసుకున్నానని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తనను కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్‌గా నియమించారని, అదే సమయంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తరణలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారని వివరించారు. తన రాజకీయ ప్రయాణాన్ని వివరిస్తూ, 1995 నుండి 2001 వరకు ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ సర్పంచ్‌గా సేవలందించానని, అనంతరం రత్నపూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా పనిచేశానని తెలిపారు. 2015 నుండి 2026 వరకు సెంటినరీ కాలనీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్‌గా కొనసాగానని, 2026లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా, అదే సంవత్సరంలో కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్‌గా నియమితుడినయ్యానని వెల్లడించారు తనపై జరుగుతున్న దుష్ప్రచారాలను ప్రజలు, పార్టీ శ్రేణులు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న వారు వాస్తవాలను తెలుసుకొని బాధ్యతగా వ్యవహరించాలని కాటం సత్యం కోరారు.

# కాంగ్రెస్ నాయకులను బయట తిరగకుండా చేస్తాం



**రామడుగు, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి) :**కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోడీకి క్షమాపణ చెప్పకుంటే కాంగ్రెస్ నాయకులను బయట తిరగనివ్వమని రామడుగు మండలం బిజెపి అధ్యక్షులు మోడీ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నరేంద్ర మోడీని ఉగ్రవాది అని సంబోధించారని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయిని చూసి కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాది అని పోల్చడం సరైనది కాదని, ఉగ్రవాదులతో దేశ ద్రోహులతో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ నాయకులకు సంబంధాలు ఉంటాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిరెడ్డి, దళిత మోర్చ మండల అధ్యక్షులు జితేందర్, మండల ఉపాధ్యక్షులు అంజిబాబు, అశోక్, యువ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవల్లి రామ్, పాల్గొన్నారు.

# ఎస్టీ మినీ గురుకులంలో 70 సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ధర్మారం,ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి న్యూ-స్):**మండలంలోని ఎస్టీ మినీ గురుకుల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయడం కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ధర్మారం ఎస్టీ మినీ గురుకుల విద్యాలయం ప్రధానోపాధ్యాయులు జక్కని శ్రీలత కోరారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు.పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలంలో ఎస్టి మినీ గురుకుల పాఠశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియంలో ఖాళీగా ఉన్న ఒకటవ తరగతిలో 30 సీట్లు,రెండవ తరగతి లో 10 సీట్లు,మూడవ తరగతిలో 8 సీట్లు,నాలుగవ తరగతిలో 12 సీట్లు ,ఐదవ తరగతిలో 10 సీట్లు,మొత్తం ఖాళీలు 70 సీట్లు ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి డిఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఆసక్తిగల గిరిజన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ధర్మారంలోని మినీ గురుకుల విద్యాలయంలో 5వ తేదీ మే 2026 లోగా దరఖాస్తులు సమర్పించాలని ధర్మారం ఎస్టి మినీ గురుకుల విద్యాలయం ప్రధానోపాధ్యాయులు జక్కని శ్రీలత తెలిపారు.ఇతర వివరాలకు ఈ నంబర్లలో 7799699359, 939892 7049 సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి...

### మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య...



**కొనరావుపేట,ఏప్రిల్. 23(ప్రజాజ్యోతి)**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ఐకెపి మరియు ప్యాక్స్ వ్యవసాయ మార్కెట్ కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని దీనితో రైతులకు లాభదాయకరమైన ధర వస్తుందన్నారు. దేవరాజు,నాగరాజు, తాళ్ల పెల్లి ప్రభాకర్, వెంగలి వెంకటేశం, పాషా ,లచ్చయ్య, రాజేష్, నరసయ్య యాదవ్,గోట్టే రుక్మిణి, బొర్రా రవి ,నిమ్మ పెల్లి సత్యం, బాలరాజు, నీరటి సంజీవ్, సాయి కిరణ్, దేవయ్య, ఐకెపి సిసి శ్రీదేవి, వార్డ్ సభ్యులు రైతులు నాయకులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి జయంతి




**వేములవాడ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** భగీరథ జయంతి ప్రతి ఏట ఏప్రి ల్ 23న ఘనంగా జరుపుకుంటా రు దివి నుండి భూమికి గంగను తీసుకువచ్చిన భగీరథ మహర్షి పట్టుదలకు నిదర్శనంగా భగీరథ మహర్షి జయంతిని ఈ రోజున ప్రభుత్వముఅధికారికం గా జరు పుచున్నది తెలంగాణ ఆంధ్ర ప్రదే శ్ రాష్ట్రాలలో సాగర ఉప్పర కులస్తులు భగీరథుని తమ రాధ్య దైవం భావించి వేడుకలు నిర్వహి స్తారు గంగాదివినుండి భూమికి దిగుతే భూమి తట్టుకోదు గంగా చెప్పడం తో శివుని గురించి గోరతపస్సు చేసిశివునిమెప్పించిగంగనుభూవీ పంపమని శివుణ్ణి కోరాడు గంగ దివి నుండి భూమికి వచ్చే టప్పుడు శివుడు జుటాజటంలో కి తీసుకొని చిన్నపాయగా భూమి మీదకి వదులుతాడు భగీరథుడు తన వెంటరావలసిందిగాగంగాను కోరుతాడు తన పితృదేవతల అస్థికలను తనలో కలుపుకొనిగంగా వారి ఆత్మలకు శాంతి కలిగిస్తుంది భగీరథడు చేసినకృషివల్లఈ రోజు స్మరించుకొనినివాళులుఅర్పించుకుంటున్నాము

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ చేతుల మీదుగా నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ గృహానికి లబ్ధిదారులైన అనుముల కనుకయ్య గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన నాయకులందరినీ ఆహ్వానించి,కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి అందించిన కానుకను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,(ఎన్ ఎస్ యు ఐ) జిల్లా అధ్యక్షులు వేల్పుల సాయి ప్రసాద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరుశురాం,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సయ్య,బాలకొండ శ్రీరామ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.



# పరికికంపతో పాలద్రోలుతాం



**రామగిరి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** మంత్రి శ్రీధర్ బాబును దుర్భాషలాడితే పరికికంపతో పాలద్రోలుతామని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ప్రజాప్రతినిధి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే స్థానిక నాయకుడు శ్రీనివాస్ బాబు పట్ల అనుచిత, అసభ్య పదజాలంతో మాట్లాడటం తీవ్రంగా కండనీయమంటూ పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ను ఉద్దేశిస్తూ మాట్లాడారు. గురువారం సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చర్చించాల్సిన పాత్రికేయ సమావేశాలను వ్యక్తిగత దూషణల వేదికగా మార్చడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ భాష, యాస తమకు కూడా తెలుసని, రాష్ట్రవ్యాప్తంగా మంత్రి శ్రీధర్ బాబు అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని తెలిపారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన హామీలను ప్రభుత్వం క్రమంగా అమలు చేస్తోందని, ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో నాలుగు అమలులో ఉన్నాయని తెలిపారు. మిగిలిన గ్యారెంటీలను కూడా త్వరలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి కీలక వాగ్దానాలు అమలు కాలేదని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని గుర్తుచేశారు. ఇకపై తమ నాయకులపై అవాకులు చవాకులు మాట్లాడితే సహించబోమని హెచ్చరిస్తూ, అవసరమైతే తగిన రీతిలో ప్రతిస్పందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిందం మహేష్, ఇల్లందుల సంజీవ్, కాళేశ్వరం ముక్తీశ్వర దేవస్థానం ఆలయ కమిటీ డైరెక్టర్ కాటం సత్యం, సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు రొద్ద బాపన్న, నాయకులు పుల్లెల కొమురయ్య, కొండవేన సుధాకర్ యాదవ్, మైదం వరప్రసాద్, గంట వెంకట రమణారెడ్డి, కండె పోషం, ఒర్రె సది, భోగే ప్రకాష్, బంకు మల్లేష్, మైదం బుచ్చయ్య, కస్నూరి నర్సింగ్ రావు, జాగిరి రజిత తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి విషయమై. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి. సిబి ఐకి విచారణకి పంపిస్తే .కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. టిఆర్ఎస్ పార్టీలు ఒకటై. విచారణ కాలయాపన చేస్తుందనిఅనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతోపాటు. మడిపల్లి కాలనీ. పెగడపల్లి. గంగారం .పందిళ్ళ .లక్ష్మీపురం. అరెపల్లి .ఇప్పలపల్లి. తారుపల్లి .మీర్జంపేట్ .గ్రామాల్లో .గల వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య .వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వీణ సదయ్య .వివిధ గ్రామాల సర్పంచులు .మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు, .రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :**సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ సందర్భంగా గురువారం రామడుగు మండలంలోని కొక్కెర కుంట,లక్ష్మీపూర్, గోపాలరావుపేట, రామచంద్రపూర్,రామడుగు కొరటపల్లి ,షా నగర్ ,వెదిర గ్రామాలలోని ఏర్పాటు చేసిన ఐకెపి,ప్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తగిన వసతులు ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్,గోపాలరావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమలతిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



**ధర్మారం,ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని కమ్మరి ఖాన్ పేట గ్రామంలో రాష్ట్ర సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు కమ్మరి ఖాన్ పేట గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉల్లెని మహేందర్ కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన లబ్ధిదారులు నకలక్ష్మి,లాస్య ఇరువురి కుటుంబాలకు 31 వేల రూపాయల విలువయిన చెక్కులు అందజేశారు.

## గుండి చెరువు నింపాలని వినతి

**రామడుగు, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :**రామడుగు మండలం గుండి గ్రామంలోని చెరువును నింపాలని గురువారం గోపాలరావుపేట గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనిని ఆనుకొని ఉన్న గ్రామాలలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయినాయని ఎల్లంపల్లి పైప్ లైన్ ద్వారా గుండి చెరువు నింపినట్లయితే త్రాగునీటికి, సాగునీటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అలాగే గోపాలరావు పేట బ్రిడ్జి నుండి మార్కెట్ యార్డ్ వరకు సిసి రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని కోరారు.

## రెండో రోజు ఉధృతమైన ఆర్టీసీ కార్మికుల సమ్మె



**మంథని, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** మంథని ఆర్టీసీ డిపో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 2వ రోజు విజయవంతం అయ్యింది. గురువారం సమ్మెకు మద్దతుగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అద్దె బస్సులు మాత్రమే వివిధ ప్రాంతాలకు వెళ్లిన ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. కిక్కిరిసిన ప్రయాణికులు సరిపడని బస్సులతో వేసవికాలం ఎండ తీవ్రతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 2 వ రోజు సమ్మె కి మద్దతు గా బిఆర్ఎస్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, మంథని మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, ఆకుల రాజబాబు, మంథని లక్ష్మణ్, మిర్యాల ప్రసాదరావు, పుప్పాల తిరుపతి, అత్తె చంద్రమౌళి, శంకేశి రవీందర్, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. ఆర్టీసీ జేఏసీ చైర్మన్ కేకే రెడ్డి, వైస్ చైర్మన్ లు ఐలయ్య, ఖాదర్, కన్వీనర్ గంధం రమేష్, కోకన్వీనర్లు ఖుతుబుద్దీన్, జనార్ధన్, సదయ్య, పోచయ్య, జేడీ నాయక్, గోపాల్,మహిళా కార్యదర్శి ఇంతియాజ్ బేగం, భారీ సంఖ్యలో కార్మికులు సైతం సమ్మెలో పాల్గొన్నారు.

## 12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి



**రామగిరి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** 12వ వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు కోసం తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చింది. గురువారం రామగుండం ఏరియా3లోని ఓసీపీ2 ప్రాజెక్ట్ వద్ద నిర్వహించిన ద్వార సమావేశంలో బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం గడువు ఒడిశా రాష్ట్రంలోని తాల్చేర్-అంగుల్ ప్రాంతంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో జరిగిన అఖిల భారతీయ ఖాన్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ 113వ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు దేశవ్యాప్తంగా బొగ్గు గనుల వద్ద ద్వార సమావేశాలు, జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి సంస్థలో కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రమేష్అధ్యక్షత వహించగా, జాయింట్ సెక్రటరీ విద్యాసాగర్, పిట్ కార్యదర్శి మర్రి సంతోష్, ఎండి జానీ మియా, దావు రాజిరెడ్డి, కాసెట్టి నగేష్, పొన్నగంటి సురేందర్ పాల్గొన్నారు.



## వాటర్ బాటిల్ గోదాం ప్రారంభం

**రామగిరి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో రేణుక ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్రిచ్ వాటర్ బాటిల్ గోదాంను గురువారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ప్రారంభించారు. గ్రామ ఉపసర్పంచ్ రేణుక కుమారస్వామి కుమారుడు సందెల అశ్విత్ వర్మ స్థాపించిన ఈ గోదాంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక యువత వ్యాపార రంగంలోకి రావడం గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంథని చంటి, పెద్దపల్లి జిల్లా 23వ డివిజన్ కార్పొరేటర్ కొట్టే స్వరూప సదానందం, నవాబుపేట సర్పంచ్ రొద్ద మౌనిక కుమార్, వార్డ్ సభ్యులు మాదాసి శ్రీనివాస్, పి సతీష్, కాసర్ల సాయి కుమార్, చింతం మహేందర్, సిద్ధార్థ కుమార్, గంధం రమేష్, ఐ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

## సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు



**రామగిరి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :**ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు పేర్కొన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు బుర్ర శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం, ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సర్పంచ్ అభినందించి, కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకం, స్వామి, మురళయ్య, రాజమౌళి, తిరుపతి, శ్రీకాంత్, మహేష్, ఓదేలు, లక్ష్మణ్, కవిత, లావణ్య, రవళి పాల్గొన్నారు.

# రంగరావు పల్లి గ్రామ పంచాయతీకి 2 దశాబ్దాల క్రితమే అవార్డు

**గంగాధర ఏప్రిల్ 23:**(ప్రజా జ్యోతి) మండలంలోని రంగరావుపల్లి 1960 నుండి 1996 వరకు ఉప్పర మల్యాల గ్రామ పంచాయితీ పరిధిలో ఒక ఖ్లాక్ గా ఉన్న రంగరావుపల్లి 1996 లో ప్రత్యేక గ్రామ పంచాయతీ గా ఏర్ప డింది. 1996 నుండి 2001 వరకు మహిళ రిజర్వేషన్ కోటలో సర్పంచ్ గా పాశం లచమ్మ ఉన్నారు. అనంతరం




2001లో సర్పంచ్ గా దాసరి శంక రయ్య గెలుపొందారు. దీనికిగాను 23 మార్చ్ 2006న రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా నిర్మల్ గ్రామ పురస్కార అవార్డు ను సర్పంచ్ శంక రయ్య తీసుకున్నారు. 2006 నుండి 2010 వరకు శంకరయ్య సర్పంచ్గా 2వ సారి గెలుపొంది గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. 2013 లో బండ అన్నపూర్ణ, 2019లో పాశం స్వప్న సర్పంచ్ అయ్యారు. 15 సంవ త్సర తరువాత మళ్ళీ 2025 లో 3వ సారి సర్పంచ్ గా దాసరి శంకరయ్య ఎన్నికయ్యారు. శంకరయ్య మాట్లాడు తూ...రాత్రి బడి చెప్పే టీచరుగా పనిచే సిన అవకాశం ఇచ్చిన ప్రజల కోసం శ్ర మించను..మళ్ళీ శ్రమించి అవార్డులను నా గ్రామ పంచాయతీకి, ప్రజలకు అం దజేస్తాను అని హామీ ఇచ్చారు. నేడు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఉత్తమ గ్రామ పంచాయతీ రాంగరావు పల్లి యొక్క చరిత్ర.

అంతర్జాతీయ కరాటే పోటీలకు కాకతీయ

## స్మార్ట్ కిడ్స్ విద్యార్థి ఎంపిక



**కరీంనగర్ ఎడ్యు- కేషన్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఆదిత్య సాయి అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ క్రాంతి కుమార్ తెలిపారు.వచ్చే నెల మే 28 నుండి జూన్ 1 వరకు నేపాల్ దేశంలో నిర్వహించనున్న అంతర్జాతీయ కరాటే పోటీలలో ఆదిత్య సాయి అండర్14, 35 కిలోల విభాగంలో కటా కుమిటే విభాగాల్లో పోటీపడనున్నాడు.ఈ సందర్భంగా దేశానికి ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షిస్తూ కోచ్ ప్ర సన్న, క్రీడాకారుడు ఆదిత్య సాయిని పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ అర్చన అభినందించారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ ఏప్రిల్ 23 (ప్రజా- జ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ,హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు.అనంతరం డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ధాన్యం అమ్మకాల విషయంలో రైతుల కష్టనష్టాలను తొలగించ డమే కాకుండా వారికి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం విరివిగా ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. రైతులు నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలని, దళారుల చేతిలో మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్లో త్త, ఏపీవో శ్రీవాణి,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షు డు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక రాజు, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, మామిడి అనిల్, సోముల అనిల్, ఎండీ రజాక్, బొంగోని రాజుతోపాటు మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మంచి నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసోకావాలి

మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ కార్పొరేషన్, ఏప్రిల్ 23( ప్రజాజ్యోతి ):**నగర ప్రజలకు వేసవి కాలం రెండు నెలల పాటు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా ఇంజనీరింగ్ అధికారులు, లైన్ మెన్, పిట్టర్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మేయర్ కొలగాని శ్రీ నివాస్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా లో భాగంగా గురువారం రోజు కోర్టు రిజర్వాయర్ లో హైలెవల్ నీటి సరఫరా డివిజ న్ల కార్పోరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తో మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆద్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. హైలెవల్ నీటి సరఫరా లో తరుచుగా తలెత్తున్న త్రాగు నీటి సమస్యలు, ప్రజల ఇబ్బందులు, వాటి పరిష్కారం, నీటి సరఫరా సమయపాలన, లీకేజీల నివారణ, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్షాలు పడే వరకు త్రాగు నీటి లో ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించి... సప్లై లో అంతరాయం లేకుండ సమయం ప్రకారం నీటి సరఫరా చేయాలని సూచించారు. నీటి సరఫరా సమయంలో ఈఈ, డీఈ, ఏఈ, లైన్ మెన్, పిట్టర్ అందరు ఫీల్డ్ లో ఉండి పర్యవేక్షించాలన్నారు. సరైన ప్రెషర్ తో నీరు సరఫరా అవుతుందా లేదా...? గమనించి... సమస్య ఉంటే వెంటనే పరిష్కారం చే యాలన్నారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన స్వయంగా పరిశీలించి...దాన్ని పరిష్కరించేలా చర్యలు తీసోకావాలన్నారు. అదికారులు, సిబ్బంది మధ్య సమ న్వయ లోపం రాకుండా జాగ్రత్తలు తీసోకావాలన్నారు. కార్పోరేటర్లు, ప్రజలు అధికారులు, సిబ్బంది దృష్టికి తెచ్చిన సమస్యను నోట్ చేస్కోని క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలన్నారు. ప్రజల పట్ల దురుసుగా మాట్లాడినట్లు మా దృష్టికి వస్తే... చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిం చారు. డీఈ ల, ఈఈగలు, ఏఈలు, గ్రౌండ్ లెవల్ లో ఎలాంటి సమస్యలు తలెత్తినా ముందస్తు జాగ్రత్తతో పరి ష్కరించేలా చూడాలన్నారు. నీటి సరఫరా లో ఎలాంటి మరమ్మతు పనులు ఉన్నా దృష్టికి తేవాలన్నారు.కొత్తగా నీటి సరఫరా పైపులైన్ పనులకు ప్రపోజల్స్ ఉన్నా మా దృష్టికి తేవాలన్నారు. కోర్టు నుండి సుభాష్ నగర్ వరకు నూతన పైపులైన్ పనులకు ప్రణాళికలు సిద్దం చేయాల న్నారు. నీటి సరఫరా లో 60 మంది ని కొత్తగా తాత్కా లిక లేబర్లను తీసుకోవడం జరిగిందన్నారు. వారితో నగర వ్యాప్తంగా ఎక్కడ లీకేజీలు ఉన్నా గుర్తించి... ఈ సమావేశంలో కార్పోరేటర్లు, ప్రవీణ్ రావు, అంజన్ కుమార్, గంట శ్రీనివాస్, బండ రమణారెడ్డి, ఓంటెల సత్యనారాయణ రెడ్డి, వరాల నర్సింగం, గుగ్గిళ్ల జయశ్రీ, రమన్ చాడగొండ కవిత బుచ్చిరెడ్డి, సరిల్ల రాజకుమా రి ప్రసాద్, గాజరమ శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, పెద్దపల్లి శ్రీలేక జితేందర్, ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ ల, ఏఏఈలు, లైన్ మెన్ పిట్టర్లు పాల్గొన్నారు.



## రామాలయ నిర్మాణానికి దాతల సహకారం

**వీణవంక, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి ):**వీణవంక మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీ తారామాంజనేయ దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు తమ వంతు సహకారం అంది స్తున్నారు. ఈ క్రమంలో వొల్లాల సుజాత- వీరేశం దంపతులు 25 కిలోల బియ్యం, శఠగోపం, రెండు గంటలను ఆలయ ని ర్మాణానికి విరాళంగా అందజేశారు.అదే విధంగా ఎల్కపల్లి మల్లయ్య రూ.5,116 నగదును సమర్పించారు. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని ఆలయ ని ర్మాణంలో భాగస్వాములు కావడం పట్ల దాతలు ఆనందం వ్యక్తం చేస్తూ, తమను భాగస్వాములను చేసిన ఆలయ నిర్వాహ కులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో పల్లెర్ల కిరణ్, కర్రే వెంకటనర్సయ్య, పల్లె ర్ల మురళి, పల్లెర్ల వెంకటనారాయణ, పల్లెర్ల నాగయ్య, రాజోజుల ఆశోకాచారి, సందీ శంకర్ రెడ్డి, నల్లవెల్లి శంకర్, ఎలాబాక శంకరయ్య, దూలం వీరయ్య పాల్గొన్నారు.

## టెంట్ హౌస్లో లో షార్ట్ సర్క్యూట్



**వేములవాడ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి :**వేములవాడ పట్టణంలోని మొ దటి బైపాస్ రోడ్డు నందు గల షె టర్స్ లో మధ్యాహ్నం పూట షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి షెట్టర్లో ఉన్న టెంట్ హౌస్ సామాను డీజే సామాను కాలి బూ డిద అయ్యాయి అక్కడ స్థానికంగా ఉన్న ప్రజలు ఫైర్ ఇంజన్ ఫోన్ చేసి మంటల ఆర్పివేశారు దాదాపు రెండు లక్షల రూపాయ లు సామాన్లు కాలిపోయాయని బాధితులు మామిళ్ల మహేష్ ఎ క్కాలదేవి దేవరాజు అనిల్ ఆసిఫ్ పార్టనర్స్ గా టెంట్ హౌస్ డీజే సామాను పెట్టుకున్నాము మాకు ఏ పనిలేక గత 2సంవత్స రాలనుండి టెంట్ హౌస్ నడిపించుకొని ఉపాధి పొందుతున్నాము అన్నారు 26 వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ రాజము వచ్చి చూసి బాధితులను ఓదార్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు



### విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి భక్తుల ఆహ్వానం

**ధర్మారం,ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి న్యూస్):**పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలంలో శ్రీ శ్రీ శ్రీ పార్థివ పరమేశ్వర,శ్రీ విశ్వకర్మ,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించనున్న ట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మహోత్సవం ఈ నెల 29వ తేదీ బుధవారం ఉదయం 7:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నా రు.ఈ సందర్భంగా హోమాలు, పూజలు,ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.కార్యక్రమానికి ప్రముఖ పీ ఠాధిపతులు, పండితులు హాజరై ఆశీర్వచనాలు అందించనున్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## సూర్య కిరణోత్సవ కార్యక్రమం

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండ లంలోని .పెగడపల్లి గ్రామంలో గల. సైన్ ఫైన్ లర్నింగ్ స్కూల్. సూర్య కిరణోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్. ఎండి నజీర్. ఆధ్వ ర్యంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు .విద్యార్థులు నిర్వ హించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను. ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయులు.చిత్ర. నిహారిక .మమత .అంజిమ. నరేష్ .జెసి .శ్రీలక్ష్మి. సుప్రియ. జోష్న. సుష్మిత.విద్యార్థిని విద్యార్థులు .వారి తల్లిదండ్రులు. తదితరులు పాల్గొన్నారు.

## కొత్త అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా డి. శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యత లు స్వీకరించారు. ఇంతకుముం దు రేరాలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేస్తున్న ఆయనను ఇటీవల కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గా నియమించింది.ఈ నేపథ్యంలో గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై పలు అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కె. మహేశ్వర్తో పాటు పలువురు రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ ఏవో సుధాకర్, కరీం నగర్ అర్బన్ తహసిల్దార్ నరేందర్, రాజేష్, కాళీచరణ్ పాల్గొన్నారు.